www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 280 | శనివారం, 7 మార్చి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 280 | SATURDAY, MARCH 7, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం



- ఈ నెల 13, 14 తేదీల్లో 'ఇండియా టుడే కాన్‌క్లేవ్' సదస్సుకు ఆహ్వానం

2లో..

## హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ షురూ




- అందుబాటులోకి యూఎస్‌సీఐఎస్ వీసా రిజిస్ట్రేషన్ల పోర్టల్
- మార్చి 19 వరకూ కొనసాగనున్న ప్రక్రియ

2లో..


## 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం




- కర్ణాటక ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం
- కర్ణాటక సీఎం సిద్దరామయ్య శాసనసభలో ప్రకటన

2లో..

## అస్సాంలో కూలిన సుఖోయ్



- ఇద్దరు ఐఏఎఫ్ పైలట్లు మృతి

2లో..

# 99 రోజుల ప్లాన్.. డైవర్షన్ డ్రామా

- 800 రోజుల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే 'ప్రగతి ప్రణాళిక'
- ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు ఇచ్చిన లక్షల దరఖాస్తులు చెత్తబుట్టల్లో మగ్గుతున్నాయి
- బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:



ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు రెండు సార్లు సమర్పించిన లక్షల దరఖాస్తులు చెత్తబు ట్టల్లో మగ్గుతు న్నాయని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్ చేపట్టే 99 రోజుల ప్లాన్ అంతా డైవర్షన్ డ్రామా.. అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. ఇచ్చిన హామీలు అమ లు చేయకపోగా.. చాలా వరకు సంక్షేమ పథ కాలను తుంగలో తొక్కారని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ 800 రోజుల వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రణాళికతో ముందుకు వచ్చిందన్నారు. ఇది కేవలం ప్రచార ఆర్భాటానికి తప్ప ప్రజలకు దీని వల్ల ఒరిగేది ఏమీ లేదని విమర్శించారు. లబ్దిదారులు గతంలో చేసుకున్న దరఖాస్తులకే దిక్కులేదనీ, మళ్లీ పది వారాలపాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమవ్వడం సిగ్గుచేటన్నారు. రైతు భరోసా ఊసే లేదని, పంటకు బోనస్ ఇవ్వడం లేదని, యూరియా కొరతతో రైతాంగాన్ని రోడ్డుపైకి ఈడ్చారని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్.. 'జాబ్‌లెస్' క్యాలెండర్‌గా మారిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్యం వంటి కనీస బాధ్యతలను కూడా ఒక ఈవెంట్‌లాగా కలర్ ఇచ్చుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని ఆయన విమర్శించారు.





# మూసీ చుట్టూ నైట్ టూరిజం

- హైదరాబాద్‌లో 'ప్రజా పాలన-ప్రగతి బాట'కు శ్రీకారం
- కొత్త ప్రాజెక్టులు వచ్చినప్పుడు కొందరికి ఇబ్బంది ఉండొచ్చు..
- అభివృద్ధి ప్రణాళికల్లో నిర్వాసితులెవరికీ నష్టం జరగనీయం
- ఎవర్నీ అనాధలను చేయం.. అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- బుద్వేల్ వద్ద ఓఆర్ఆర్‌కు అనుసంధానంగా ఇంటర్‌ఛేంజ్ నిర్మాణానికి శంకుస్థాపన
- హైదరబాద్ కొత్వాల్‌గూడ ఎకో హిల్ పార్కు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:

మారుతున్న కాలానికి అనుగుణంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి ప్రణాళికల్లో నిర్వాసితులు ఎవరికీ నష్టం జరక్కుండా అందరినీ ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "కొత్త ప్రాజెక్టులు వచ్చినప్పుడు కొందరికి ఇబ్బంది ఉండొచ్చు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో ఎవరినీ అనాధలను చేయం. భూమి పోయినా, ఇండ్లు పోయినా ప్రభుత్వం మంచి నష్టపరిహారమిచ్చి ఆదుకుంటుంది. నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం" అని చెప్పారు. బుద్వేల్ లేఅవుట్‌తో కలిపే రేడియల్ రోడ్-2 ఇంటర్‌చేంజ్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్వాలగూడలో ఎకో పార్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో సిఎం మాట్లాడారు. "మూసీనది పూర్తిగా మురికితో నిండిపోయింది. కానీ ఇప్పుడు కాలం మారింది. భవిష్యత్తు మారుతోంది. అందుకు అనుగుణంగా మహానగరానికి ప్రణాళికలు మార్చుకోవాలి. ప్రజలు ఎవరూ మురికిలో బతకాలనుకోరు. విధిలేక మురికికూపాల్లో నివసిస్తున్నారు. ఆ పరిస్థితి నుంచి బయటకు తీసుకురావాలి.


పేదల గురించి ఆలోచించి అందరినీ మెప్పించి, ఒప్పించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. ఈ అభివృద్ధిలో ఇక్కడి వారందరినీ భాగస్వామ్యం చేస్తాం. ఎక్కడ ఉన్న వాళ్లకు అక్కడే ఇండ్లు కట్టించడానికి ఏర్పాటు చేస్తాం. రీజినల్ రింగ్ రోడ్డు కట్టాలన్నా, రేడియల్ రోడ్లు వేయాలన్నా, బుల్లెట్ ట్రైన్ నిర్మించాలన్నా, ఎవరిదో ఒకరిది భూమి కోల్పోవాల్సిన పరిస్థితి. భూమి కోల్పోయిన దుఖం ఉంటది. కానీ వేరే దగ్గర భూమి కొనుక్కునేంతగా నష్టపరిహారం ఇచ్చే బాధ్యత నాది. అహ్మదాబాద్‌లో సబర్మతీ నది రివర్ ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్‌ఫ్రంట్, మిగతా 2లో..

# నేను బలహీనుల పక్షం

- ఒత్తిళ్లు వచ్చినా మాదిగల వైపు నిలబడ్డా
- ఈ ప్రభుత్వం మీది.. మీరు కోరి తెచ్చుకున్నది
- గత ప్రభుత్వం ప్రజలకు బర్రెలు, గొర్రెలు ఇచ్చింది.. చెప్పులు కుట్టుకోమన్నది..
- మాదిగ ఉద్యోగుల అభినందన సభలో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:

రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికీ సంక్షేమ పథకాలు చేర్చాలన్న లక్ష్యంతో 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని చేపట్టినందున, ఉద్యోగులంతా ఈ 99 రోజుల కార్యాచరణను ఒక దీక్షలా చేస్తే పేదలందరికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా మేలు చేసిన వారవుతారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వెనుకబడిన బలహీన వర్గాల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో మేలు చేయడానికే ప్రభుత్వం ఈ ప్రణాళికతో ముందుకు వెళుతోందని వివరించారు. మిగతా 2లో..



## సందీప్‌కుమార్ సుల్తానియాపై హైకోర్టు ఆగ్రహం

2లో..

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సారథిగా ఎర్రబెల్లి స్వర్ణ



2లో..




# రాష్ట్రంలో ఏప్రిల్ నుంచి ఎస్ఐఆర్

- ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సీఈవోకు కేంద్రం ఎన్నికల సంఘం ఆదేశాలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన త్వరలోనే ప్రారంభం కానుంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మన రాష్ట్రంలో ఏప్రిల్ నుంచి చేపట్టనున్నారు. ఇందుకుగాను ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని ఆదేశిస్తూ.. ఈసీఐ శుక్రవారం సర్క్యులర్ జారీ చేసింది. ఓటర్ల జాబితా సవరణ కోసం ఎన్నికల విభాగాలు సిద్ధం కావాలని, విధి విధానాల ప్రచారం, అవగాహన మిగతా 2లో..

# రేవంత్ సర్కార్‌కు కౌంట్ డౌన్ షురూ

- కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు.. ప్రజాభక్ష పాలన
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:

సీఎం రేవంత్ సర్కార్‌కు కౌంట్‌డౌన్ ఆరంభమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. 999 రోజుల్లో కాంగ్రెస్ పాలన ముగియబోతోందని, మహిళలే కాంగ్రెస్‌ను ఓడించబోతున్నారని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచంద ర్‌రావు మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే సరిపోతుందా..? అని ప్రశ్నించారు. వారికి భద్రత ఏదని.. షీ టీంలు, భరోసా టీంలు ఏమయ్యాయని నిలదీశారు. మహిళలకు భద్రత కల్పించకపోవడమే ప్రజా పాలనా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మిగతా 2లో..





## ట్రంప్ మీకు పెద్దనాన్న

- అందుకే నోరువిప్పేందుకు భయపడుతున్నారు
- మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ

2లో..

సంపుటి: 1 సంచిక: 280 వార్త వేదిక సూర్య || శనివారం, 7 మార్చి, 2026 ||

# మూసీ చుట్టూ నైట్ టూరిజం



(మొదటి పేజీ తరువాయి)

ఉత్తరప్రదేశ్‌లో గంగానది రివర్ ఫ్రంట్ ఎలాగైతే అభివృద్ధి చేశారో, హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకుంటున్నాం. దీని చుట్టూ రాత్రి పూట వ్యాపారాలు చేసుకునే ఏర్పాట్లు చేస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. శాంతిభద్రతలను పటిష్టం చేస్తాం. నైట్ టూరిజంకు శ్రీకారం చుడుతున్నాం. ఈ ప్రాజెక్టులో భూములు కోల్పోయే వారికి ఆయా నియోజకవర్గాల్లోనే ప్రభుత్వ స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం. గొప్ప గొప్ప చారిత్రక కట్టడాలతో ప్రపంచంలోనే అందమైన నగరంగా హైదరాబాద్ విలసిల్లింది. అలాంటి హైదరాబాద్ మహా నగరం చెత్త చెదారంతో నిండిపోయిందన్న వరకు తెచ్చారు. ఇప్పుడు హైదరాబాద్‌ను తిరిగి అద్భుతంగా తీర్చిదిద్దాలనుకుంటే కొందరు అడ్డుకుంటున్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతాం. హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించే సమయంలో కూడా కొందరికి నష్టం జరిగింది. కానీ అదే విమానాశ్రయం ఇప్పుడు పెద్ద ఆస్తిగా మారింది. చిన్న కాలనీలు కాకుండా పెద్ద నగరమే నిర్మించాలన్న లక్ష్యంతో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. శంషాబాద్ ప్రాంతం బుల్లెట్ ట్రెయిన్ హబ్‌గా మారనుంది. బెంగుళూరు, అమరావతి, పూణె, చెన్నై నగరాలకు ఇక్కడి నుంచే బుల్లెట్ ట్రెయిన్ సౌకర్యాలు రాబోతున్నాయి. దాదాపు అన్ని అనుమతులు వచ్చాయి. ట్రంప్, ఎలాన్ మస్క్ లకు సంబంధించిన సంస్థలు ఇక్కడికి రాబోతున్నాయి. ప్రపంచంలోనే గొప్ప నగరాన్ని ఇక్కడ నిర్మిస్తున్నాం. ఇది ప్రారంభమే. ప్రపంచంతోటి పోటీ పడే అభివృద్ధి ఇక్కడ జరుగుతుంది" అని చెప్పారు. అంతకు ముందు ముఖ్యమంత్రి గారు ఎకో హిల్ పార్క్ ను సందర్శించడంతో పాటు బర్డ్స్ ఏవియరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డా.మల్లురవి, కె.విశ్వేశ్వర్‌రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ డా.మహేందర్‌రెడ్డి, శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేను బలహీనుల పక్షం

(మొదటి పేజీ తరువాయి)

"ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరిస్తే చివరి పేదవాడి వరకు సంక్షేమ ఫలాలు అందించడంలో న్యాయం జరుగుతుంది. ఈ ప్రగతి ప్రణాళికలో ఏ ఒక్కరోజూ కూడా నిర్లక్ష్యంగా ఉండకండి. ఒక్క రోజు నిర్లక్ష్యం 10 దళిత కుటుంబాలకు న్యాయం జరక్కుండా పోవచ్చు. ప్రభుత్వానికి కళ్లు, చెవులు, బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులే" అని అన్నారు. ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో మాదిగ ఉద్యోగుల కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రికి అభినందన సభ నిర్వహించారు. ఎంతో అభిమానంతో ఈ సభను ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దళితుల హక్కులను కాపాడటానికి, వాటిని చట్టబద్ధం చేసి రక్షణ కల్పించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. వచ్చే అంబేద్కర్ జయంతిలోపు మాదిగల ఆత్మగౌరవ భవన్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తాం. భవిష్యత్తులో మాదిగలకు ఏం కావాలో చేయడానికి సిద్ధంగా ఉన్నాం. చట్టబద్ధమైన హక్కులను కాపాడుకోవలసిన బాధ్యత మీపై ఉంది. అప్రమత్తంగా ఉండాలి. ఎన్నో దశాబ్దాలకు పైగా ఎస్సీ ఉప కులాల వర్గీకరణ అంశం నలిగింది. వర్గీకరణ సాధించాలన్న తపనతో పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా కోల్పోయారు. 20 ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా చూశాను. ప్రతి సందర్భంలోనూ నా చేతన మేరకు సహాయం చేశాను. చిక్కుముడులు, కమిషన్లు, తర్జనభర్జనలు జరిగాయి. అసెంబ్లీలో వాయిదా తీర్మానం ఇచ్చినప్పుడు మమ్మల్ని బయటకు గెంటివేశారు. వర్గీకరణ అంశంలో నేను మిత్రధర్మాన్ని నిర్వర్తించాను. మాదిగలకు అండగా నిలబడ్డాను. ఇందులో న్యాయం ఉంది. బలహీనులు కాబట్టే అండగా నిలబడ్డాను. రాజకీయపరమైన ఒత్తిడులు ఎదురైనప్పటికీ మాదిగలకు అండగా నిలిచాను. నా ప్రయత్నంలో మంత్రివర్గ సహచరులు, అధికారులు సమయస్ఫూర్తిని చూపించి అండగా నిలిచారు. సుప్రీంకోర్టు ఆదేశాల అనంతరం దేశంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన మొట్టమొదటి రాష్ట్రం మనదే. వర్గీకరణ అన్ని సమస్యలకు పరిష్కారం చూపించకపోవచ్చు. ప్రమోషన్లు, ఉన్నత విద్య, భూములు, లిడ్ క్యాప్ భూములను కాపాడుకోవడం వంటి సమస్యలను పరిష్కరించడం పెద్ద అంశం కాదు. సమస్యలను పరిష్కరిస్తున్న సమయంలో వెనకనుంచి జరిగే దాడులను మీరు ఆపాలి. మీ జాతి అండగా నిలవాలి. ప్రతి నెల వెయ్యి మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నారు. నెలకు వెయ్యి కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తోంది. ఆర్థిక వెసులుబాటు పరిమితంగా ఉంది. సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులది. అక్రమాలను అరికట్టి ఖజానాకు నిధులు తీసుకొస్తే పదిమందికి సహాయం అందుతుంది. దళిత జాతి ముందుకు నడవాలంటే విద్య అవసరం. విద్య ఒక్కటే అందరి జీవితాల్లో మార్పు తీసుకొస్తుంది. అందుకే విద్యా శాఖను ప్రక్షాళన చేస్తున్నాం. మీలో చైతన్యం నింపడానికి నాణ్యమైన విద్య కోసం ప్రణాళికలు రచిస్తున్నాం" అని చెప్పారు. ఈ అభినందన సభలో మంత్రులు దామోదర, అడ్లూరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సారథిగా ఎర్రబెల్లి స్వర్ణ

### ఏఐసీసీ అధికారిక ప్రకటన విడుదల



హనుమకొండ, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఏఐసీసీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమె నియామకానికి ఆమోదం తెలిపారని.. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు ఎర్రబెల్లి స్వర్ణ.. 45 ఏళ్లుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. 1991లో తొలిసారి ఆమె వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత ఏఐసీసీ, టీపీసీసీ, జిల్లా కాంగ్రెస్ స్థాయి పదవుల్లో కొనసాగారు. 2005లో వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం 2023లో పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. 2025 నవంబరు వరకు ఆ పదవిలో కొనసాగారు. 45 ఏళ్లుగా పార్టీ కోసం శాయశక్తులా పనిచేసిన తనను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించడం పట్ల స్వర్ణ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్ఠానంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

# కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం

### ఈ నెల 13, 14 తేదీల్లో 'ఇండియా టుడే కాన్‌క్లేవ్' సదస్సుకు ఆహ్వానం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం అందింది. మార్చి 13,14 తేదీల్లో న్యూఢిల్లీలో నిర్వహించనున్న 'ఇండియా టుడే కాన్‌క్లేవ్' సదస్సులో ప్రసంగించాలని ఆహ్వానిస్తూ ఇండియా టుడే గ్రూప్ చైర్‌పర్సన్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్-ఇన్-చీఫ్ కల్లీ పూరీ శుక్రవారం ఆయనకు లేఖ రాశారు. మారుతున్న భారతదేశ రాజకీయ, ఆర్థిక ముఖచిత్రంపై కేటీఆర్ తన విశ్లేషణను పంచుకోవాలని ఇండియా టుడే గ్రూప్ కోరింది. తెలంగాణ రాష్ట్ర పాలనా నమూనాను రూపొందించడంలో, తెలంగాణకు సాంకేతికత, స్టార్టప్‌లకు గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో కేటీఆర్ చూపిన నాయకత్వం ఈ సదస్సుకు ఎంతో సందర్భోచితంగా ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా ప్రపంచ గమనాన్ని అంచనావేస్తూ, కీలక అంశాలపై చర్చించే వేదికగా ఈ కాన్‌క్లేవ్ గుర్తింపు పొందిందని తెలిపారు. భిన్నమైన ఆలోచనలు, స్వేచ్ఛాయుతమైన చర్చలు, సరికొత్త ఆవిష్కరణలకు ఇది వేదికగా నిలుస్తుందని వివరించారు. ఈ వేదికపై ప్రసంగించిన ప్రపంచస్థాయి దిగ్గజాల సరసన కేటీఆర్ చేరనున్నారు. ఇప్పటివరకు ఈ సదస్సులో ప్రధాని నరేంద్రమోదీ, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ లాంటి దేశాధినేతలతోపాటు ముకేశ్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, గీతాగోపీనాథ్ లాంటి పారిశ్రామికవేత్తలు, ఆర్థిక రంగ నిపుణులు ప్రసంగించారు.

# ట్రంప్ మీకు పెద్దనాన్న..

### అందుకే నోరువిప్పేందుకు భయం- మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:



''ట్రంప్ మీకు పెద్దనాన్న. దేశానికి జరుగుతున్న అన్యాయంపై నోరు విప్పేందుకు మీకు భయం వేస్తుంది. దేశ ఆతిథ్యంపై విశాఖకు ప్రదర్శన కోసం వచ్చిన నిరాయుధ ఇరాన్ నౌకను భారతీయ జలాల్లో అమెరికా టోర్పడోతో పేల్చితే నోరు మెదపరెందుకు..?ఇరాన్ యుద్ధంపై ఇప్పటికైనా మౌనం వీడండి. ఏ దేశం నుంచి చమురు కొనాలో అమెరికా చెబుతుందా...?'' అని మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో యౌముల్ ఖురాన్(ఖురాన్ దినం) సందర్భంగా జరిగిన బహిరంగ సభలో అసదుద్దీన్ మాట్లాడారు. ఇరాన్‌తో యుద్ధం కొనసాగితే పశ్చిమాసియాలోని కోటి మంది భారతీయుల ఉపాధిపై ప్రభావం పడుతుందని, అమెరికా తర్వాత విదేశీ మారక ద్రవ్యాన్ని దేశానికి పంపిస్తున్నది పశ్చిమాసియాలో ఉన్న భారతీయులేననే విషయాన్ని గుర్తించాలన్నారు. వెంటనే ప్రధాని మోదీ ట్రంప్‌కు ఫోన్ చేసి, యుద్ధాన్ని ఆపేయాలని కోరాలన్నారు. యుద్ధం వల్ల అమెరికాకు కలిగే నష్టం ఏమీ లేదని, అంతిమంగా భారతదేశంపై దీని ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు.

# సివిల్స్‌లో మెరిసిన తెలంగాణ

### ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే 8 మంది

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించిన సివిల్స్-2025 తుది ఫలితాల్లో తెలంగాణకు ర్యాంకుల పంట పండింది. శుక్రవారం విడుదలైన ఈ ఫలితాల్లో పలువురు అభ్యర్థులు సత్తా చాటారు. అఖిల భారత సర్వీసుల్లో ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించిన ఈ పరీక్ష తుది ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా 25 మందికి పైగా అభ్యర్థులు ఎంపిక కావడం విశేషం. జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకర్‌గా రాజస్థాన్‌లోని చిత్తోడ్‌గఢ్ జిల్లా రవత్‌భాటాకు చెందిన అనూజ్ అగ్నిహోత్రి నిలిచారు. అగ్నిహోత్రి అదే రాష్ట్రంలోని జోధ్‌పూర్ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ చదివాడు. మూడో ప్రయత్నంలో సివిల్స్ టాపర్‌గా నిలిచాడు. చెన్నైలోని అన్నా యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో బీఈ పూర్తిచేసిన రాజేశ్వరి సూవే ద్వితీయ ర్యాంకు సాధించింది. ఆమె తన ఆప్షనల్ సబ్జెక్ట్‌గా సోషియాలజీని ఎంచుకున్నది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాకు చెందిన గుడెల్లి సృజన 55వ ర్యాంక్‌తో రాష్ట్రం నుంచి అత్యుత్తమ జాతీయ ర్యాంకు సాధించి సత్తాచాటింది. సింగరేణి కార్మికుడి కుమార్తె అయిన సృజన గ్రూప్-1 ఫలితాల్లోనూ సత్తాచాటి ప్రస్తుతం ఉద్యోగ శిక్షణ పొందుతున్నారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన అట్ల తరుణ్‌తేజ 123వ ర్యాంక్‌తో సత్తాచాటాడు. జిల్లాలవారీగా తీసుకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే ఏకంగా 8 మంది ఉద్యోగాలు పొందారు. గ్రేటర్ హైదరాబాద్ నుంచీ 8 మంది ఉద్యోగాలు సాధించడం విశేషం.

సివిల్స్ అభ్యర్థులకు సింగరేణి సంస్థ అందించిన చేయూత ఫలించింది. సివిల్స్ తుది ఫలితాల్లో 20 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సివిల్స్ అభ్యర్థుల కోసం సింగరేణి సంస్థ రాజీవ్ అభయహస్తం పథకాన్ని అమలుచేస్తున్నది. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద అభ్యర్థులకు ఆర్థికసాయం అందిస్తున్నది. ఈసారి ప్రిలిమ్స్‌లో క్వాలిఫై అయి మెయిన్స్‌కు అర్హత సాధించిన 202 మంది అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున సంస్థ నుంచి ఆర్థిక సహాయం అందించారు. వీరిలో 51 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. తాజాగా విడుదల చేసిన తుది ఫలితాల్లో 20 మంది ఉద్యోగాలు పొందడం విశేషం. ప్రస్తుత ఫలితాల్లో 10 మంది ఓబీసీ అభ్యర్థులు, నలుగురు ఎస్టీ అభ్యర్థులు, ముగ్గురి చొప్పున ఎస్సీ, జనరల్ క్యాటగిరీ అభ్యర్థులు, మొత్తంగా 16 మంది పురుష అభ్యర్థులు, నలుగురు మహిళా అభ్యర్థులు విజేతలుగా నిలిచారు. యూపీఎస్సీ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. సింగరేణి ఉద్యోగి రాజేశం కుమార్తె జి సృజన జాతీయ స్థాయిలో 55వ ర్యాంకు సాధించడంపై సీఎండీ డాక్టర్ బుద్దప్రకాశ్ జ్యోతి హర్షం వ్యక్తంచేశారు. సివిల్స్ విజేతలకు అభినందనలు తెలిపారు.





## హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ షురూ

న్యూఢిల్లీ: హెచ్-1 బీ వీసా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమయింది. యూఎస్ సిటిజన్‌షిప్, ఇమిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) వీసా రిజిస్ట్రేషన్ల పోర్టల్‌ను అందుబాటులో ఉంచింది. మార్చి 19 వరకూ ఈ ప్రక్రియ కొనసాగనుంది. హెచ్-1బీ వీసా నూతన నిబంధనలు అమలులోకి వచ్చిన తరువాత తొలిసారిగా రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. కంపెనీలు అమెరికా బయట నుంచి తెచ్చుకోవాలనుకుంటున్న నిపుణుల దరఖాస్తు, ఎంపికైతే లక్ష డాలర్లు చెల్లించాలన్నది తొలి నూతన నిబంధన. అలాగే లాటరీ పద్ధతిలోనూ మార్పులు తెచ్చారు. ఎక్కువ జీతం తీసుకునే నిపుణులకు లాటరీలో అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఇది ప్రధానంగా కన్సల్టెంట్లపై ప్రతికూల ప్రభావం చూపిస్తే... సీనియర్ పొజిషన్లలోకి వృత్తి నిపుణులను తీసుకునే కంపెనీలకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రతి రిజిస్ట్రేషన్‌కూ 215 డాలర్లను కంపెనీలు చెల్లించాలి. హెచ్-1బీ వీసాలకు తీవ్రమైన పోటీ ఉంది. ఏడాదికి కేవలం 85,000 వీసాలు మాత్రమే జారీ అవుతాయి. 20 వేల వీసాలను అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన వారికి కేటాయిస్తారు.

## అస్సాంలో కూలిన సుఖోయ్..

- ఇద్దరు ఐఏఎఫ్ పైలట్లు మృతి

న్యూఢిల్లీ: అస్సాంలో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం కూలిన ఘటనలో ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. కార్బీ ఆంగ్లోంగ్ జిల్లా జోర్హాట్ నుంచి బయలుదేరిన కాసేపటికే గురువారం రాత్రి 7:42గంటలకు విమానానికి రాడార్‌తో సంబంధాలు తెగిపోయి చోకిహోలా అటవీ ప్రాంతంలో కూలిపోయినట్లు గుర్తించారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో స్క్వాడ్రన్ లీడర్ అనుజ్ వశిష్ట్, ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేశ్ దురాగ్‌కర్ ఉన్నారు. కాగా, హర్యానా గురుగ్రామ్‌కు చెందిన అనుజ్ వశిష్టకు ఓ పక్క పెళ్లి ఏర్పాట్లు జరుగుతుండగా ఈ విషాదకర వార్త వినాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు కన్నీళ్లు పెట్టుకున్నారు. పెళ్లి కుమార్తె కూడా పైలట్ కాగా అనుజ్ తండ్రి రిటైర్డ్ సుబేదార్. మరోవైపు ప్రమాదంలో మరణించిన మరో పైలట్ పూర్వేశ్‌ది మహారాష్ట్ర నాగ్‌పూర్. గత ఏడాది నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో ఆయన పాల్గొన్నారు.

## 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా నిషేధం

కర్ణాటక: కర్ణాటక ప్రభుత్వం ఒక చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రంలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడటాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య శుక్రవారం శాసన సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వాడకం వల్ల పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై పడుతున్న ప్రతికూల ప్రభావాలను అరికట్టడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య మాట్లాడుతూ..'పిల్లలకు సోషల్ మీడియా ఒక వ్యసనంలా మారుతోంది. దీంతో మానసిక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒంటరిగా ఉండేందుకే ఆసక్తి చూపిస్తున్నారు, తల్లిదండ్రులతో సమయాన్ని గడప లేకపోతున్నారు. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం అని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలు ఇలాంటి చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే కర్ణాటక ప్రభుత్వం కూడా 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది' అని అన్నారు.

## రేవంత్‌కు కౌంట్ డౌన్ షురూ

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిన తర్వాతే మహిళలపై అత్యాచారాలు అత్యధికంగా జరుగుతున్న రెండో రాష్ట్రంగా తెలంగాణ పేరు క్రైం రికార్డ్స్‌లో నమోదైందని విమర్శించారు. పేద మహిళల ఇళ్లు కూల్చివేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోంది ప్రజాపాలన కాదు.. ప్రజా భక్ష పాలన అని మండిపడ్డారు. ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్‌కు అనుగుణంగా యువ మహిళలకు టిక్కెట్లు ఇస్తామని రాంచందర్‌రావు తెలిపారు. మహిళలు రాజకీయాల్లోకి రావాలని సుష్మా స్వరాజ్ కుమార్తె, ఎంపీ బాంసురీ స్వరాజ్ పిలుపునిచ్చారు. మహిళల భాగస్వామ్యం లేకుండా వికసిత్ భారత్ అసాధ్యమని అపాకపరు. ప్రధాని మోదీ, మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. మహిళలు మానసికంగా దృఢంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## సందీప్‌కుమార్ సుల్తానియాపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 6:

బిల్లుల చెల్లింపు విషయమై టోకెన్లు జారీ చేసి నిధులు విడుదల చేయనందుకు ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సంద్‌పకుమార్ సుల్తానియాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చినా నిధులు విడుదల చేయలేదంటూ శ్రీసాయి ఫిష్‌సీడ్స్ తదితరులు దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ మాధవీదేవి ధర్మాసనం ఆయనపై అసంతృప్తి వ్యక్తం చేసింది. రెండు రోజుల్లో చెల్లింపులు చేయని పక్షంలో వ్యక్తిగతంగా హాజరుకావాలని స్పష్టం చేసింది. ఎన్‌సీసీ కంపెనీకి సొమ్ము చెల్లించాలని గత ఆగస్టులో ఇచ్చిన ఆదేశాలను పాటించకపోవడంతో పాటు కోర్టుకు హాజరుకానందుకు సుల్తానియాపై అసహనం వ్యక్తం చేసింది. వారంలో రూ.198 కోట్ల బకాయిలను ఎన్‌సీసీకి చెల్లించాలని లేకపోతే కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది.

## ఏప్రిల్ నుంచి ఎస్ఐఆర్

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలను ప్రక్రియ ప్రారంభం లోపు పూర్తిచేయాలని పేర్కొంది. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ కోసం శిక్షణ కార్యక్రమాలు, బూత్‌స్థాయి అధికారుల నియామకం, క్షేత్రస్థాయి మ్యాపింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించింది. కాగా, ఓటర్ల జాబితాను వంద శాతం దోష రహితంగా మార్చడమే లక్ష్యంగా ఎస్ఐఆర్ పేరిట సవరణను చేపట్టనున్నారు. సాధారణ ఓటర్ల సవరణలా కాకుండా ఎస్ఐఆర్‌లో బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) నేరుగా ఓటర్ల ఇళ్లకు వస్తారు. మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలసవెళ్లిన వారి వివరాలను జాబితా నుంచి తొలగిస్తారు. అలాగే 18 ఏళ్లు నిండిన యువతకు కొత్తగా ఓటు హక్కు కల్పిస్తారు. ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు ఫొటో, చిరునామా సరిచూస్తారు. ఈ భారీ కసరత్తు కోసం అధికార యంత్రాంగం ఇప్పుడే సిద్ధంకావాలని ఈసీఐ ఆదేశించింది. ఇప్పటికే బిహార్ వంటి రాష్ట్రాల్లో మొదటి దశ పూర్తికాగా, ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో రెండోదశ ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. తెలంగాణతోపాటు నిర్దేశిత రాష్ట్రాల్లో ఏప్రిల్ నుంచి మూడోదశ ఎస్ఐఆర్‌ను ప్రారంభించనున్నారు.





## ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల
# వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్

- ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు
- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు ఉన్నాయని, అందువల్ల లబ్ధిదారులు కష్టపడి వ్యాపారాలను వృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో సూక్ష్మ, మధ్య, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సంస్థ ఆధ్వర్యంలో 3 రోజులపాటు నిర్వహించనున్న ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల వాణిజ్య ప్రదర్శన ను కలెక్టర్ ప్రారంభించారు. లబ్ధిదారులు ఏర్పాటు చేసిన వివిధ చేతి వృత్తులను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో చేతివృత్తుల కళాకృతుల ప్రోత్సాహంగా వ్యాపారాలను వృద్ధి చేసుకునేందుకు మంచి అవకాశం ఉందని అన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం ద్వారా మొదటి విడుతన లక్ష రూపాయల రుణం మంజూరు చేయడం జరుగుతుందని, 18 నెలల్లో తీసుకున్న రుణం తిరిగి చెల్లిస్తే రెండవ విడత రెండు లక్షల రూపాయలను మంజూరు జరుగుతుందని చెప్పారు. ఎంఎస్ ఎం ఈ ద్వారా తక్కువ వడ్డీకి రుణం అందుబాటులో ఉండడం వల్ల చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకునే వారికి ఇది మంచిగా ఉ పయోగపడుతుందని అన్నారు. జిల్లాలో సుమారు 3580 మంది లబ్ధిదారులు ఎంఎస్ ఎం ఈ కింద దరఖాస్తులు చేసుకున్నారని, వారందరికీ శిక్షణ నిర్వహించడం జరుగుతున్నదని, శిక్షణ పూర్తయిన తర్వాత వ్యాపార మెలకువలను అందిపుచ్చుకొని రుణంతోపాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, దీని ద్వారా మరింత లబ్ధి పొందవచ్చు అని అన్నారు.పి ఎం విశ్వకర్మ 3 రోజుల వాణిజ్య ప్రదర్శన ద్వారా మార్కెట్ సదుపాయాలు, డిజిటల్ మార్కెట్ సౌకర్యం వంటి వాటిపై అవగాహన కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎం ఎస్ ఎం ఈ ద్వారా పొందిన ఋణంతో కష్టపడితే మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

ఎంఎస్ ఎం ఈ ద్వారా అమలు చేసే పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఎంఎస్ ఎం ఈ ద్వారా రుణం పొంది వారు నిర్వహించుకుంటున్న వ్యాపారాలపై వివరించారు. ఎం ఎస్ ఎం ఈ సహాయ సంచాలకులు నవీన్ మాట్లాడారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, ఎల్డిఎం శ్రామిక్, మెప్మా పీడీ శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి సంజీవ, పోస్టల్ సూపరింటెండెంట్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు
# రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
గుర్రంగూడలో జరిగిన గృహ ప్రవేశం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్




దేవరకొండ, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
చింతపల్లి మండల పరిధిలోని సిద్దాల ధశరథ గార్డెన్ లో పీకే మల్లెపల్లి మాజీ సర్పంచ్ కొప్పుల అమర్నాథ్ గౌడ్ సోదరుడు కిషన్ గౌడ్ --లక్ష్మిశివాణి గార్ల వివాహ మహోత్సవం అలాగే జయ గార్డెన్ లో వనం లక్ష్మమ్మ,సాయిలు కుమారుడు శివ ముదిరాజ్ -మమత గార్ల వివాహ మహోత్సవం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈకార్యక్రమంలో వద్య రమేష్ నాయక్,సురిగి జంగయ్య గౌడ్,మోతిరాం నాయక్, రామకృష్ణ,చిన్ను, జైపాల్ నాయక్,మణి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
చింతపల్లి మండల పరిధిలోని బోటిమిది తండా కు చెందిన బిఆర్ఎస్ నాయకులు సభావట్ రవిందర్ నాయక్ కుమారులు సభావట్ వాల్య నాయక్,మనోహర్ నాయక్ గారి నూతన గృహ ప్రవేశం గుర్రంగూడ లో జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్,చందర్ నాయక్,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్,ఉప సర్పంచ్ కుమార్ నాయక్, శ్రీను, రాజు, నర్సింహా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిమడుగు బిక్షపతి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్
# జిల్లా అధ్యక్షుడుగా కొనసాగింపు అవాస్తవం

ఆల్ ఇండియా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ఎంకన్న ఖండించారు



దేవరకొండ, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
నల్గొండ జిల్లా ప్రస్తుతం హైదరాబాదులో నివసిస్తున్న మద్దిమడుగు బిక్షపతి అను వ్యక్తి సంఘం నియమ నిబంధనలు ఉల్లంఘించినందున ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కమిటీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా తొలగించడం జరిగింది నేడు ఒక దినపత్రికలో వచ్చిన వార్తను ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నట్టు వచ్చిన వార్తలు పూర్తి అవాస్తవం తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కమిటీ మద్దిమడుగు బిక్షపతి కొనసాగుటకు ఎలాంటి నియామక పత్రము ఆదేశాలు ఇవ్వలేద ని ఈ వార్త పూర్తిగా వాస్తవమని ఈరోజు కొండమల్లేపల్లి మండల కేంద్రం అంబేద్కర్ స్టాచ్ వద్ద తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు త్వరలో జిల్లా కమిటీ పూర్తి మండలాలు కమిటీలు అయిపోయిన తర్వాత త్వరలో నూతన జిల్లా కమిటినీ ఏర్పాటు చేస్తాంఅన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు. దేవరకొండ డివిజన్ కార్యదర్శి అన్యపాక సంజీవ కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్. పీఏ పల్లి మండల ఉపాధ్యక్షుడు చేపూర్ లక్ష్మయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోయవాడ అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం



నల్లగొండ బ్యూరో, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)
నల్లగొండ పట్టణంలోని బోయవాడ అంగన్వాడీ కేంద్రంలో విద్యా వికాసానికి అడుగులు పడ్డాయి. స్థానిక కార్పొరేటర్ అబ్బాగోని కవిత రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ పర్యవేక్షణ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులకు ఆమె సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులు విద్యాబుద్ధులతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కమిటీ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తల్లులు మరియు స్థానిక ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## దేవరకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో కొండ భీమనపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ గిరిజన సర్పంచులు ఉప సర్పంచ్‌కు ఘన సన్మాన కార్యక్రమం

దేవరకొండ, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు చందంపేట మండల అధ్యక్షులు నాగిళ్ల వెంకట్ గార్ల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కొండమీద పెల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన నగర్ తండా సర్పంచ్ నేనావత్ బుజ్జి బాయ్ హరిలాల్ మరియు కట్ట కొమ్ము తండా సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ ఉ పసర్పంచ్ సభావాట్ లక్ష్మీ గోవింద్ గార్లు ఇటీవల సర్పంచ్ పదవి ఉపసర్పంచ్ పదవి బాధ్యతలు తీసుకొని బాధ్యత యువతంగా పనిచేస్తున్న సందర్భంగా వారికి ఘన అంబేద్కర్ యువజన దేవరకొండ నియోజకవర్గం వారి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.



## మల్లపురాజుపల్లి - నెల్వలపల్లి బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం



నాంపల్లి, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామం నుండి చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామం వరకు నూతనంగా నిర్మించనున్న బీటీ (దీ) రోడ్డు పనులకు శుక్రవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. స్థానిక సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం గారు కొబ్బరికాయ కొట్టి పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మల్లపురాజుపల్లి మరియు నెల్వలపల్లి గ్రామాల మధ్య ఉన్న ఈ రహదారిని బీటీ రోడ్డుగా మార్చడం వల్ల రెండు మండలాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందని అన్నారు. పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజ్జల యాదగిరి రెడ్డి, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్ మునగాల సుధాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు. రోడ్డు నిర్మాణానికి పూనుకున్నందుకు రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ మరియు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణయ్య మృతి బాధాకరం

- కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
పీఏ పల్లి మండలం మేడారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు నేర్లపల్లి కృష్ణయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మేడారం గ్రామంలో కృష్ణయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణయ్య కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. కృష్ణయ్య కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటానని ఆయన తెలిపారు. కృష్ణయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి పీఏ పల్లి మండల అధ్యక్షులు వెల్గూరి వల్లపు రెడ్డి మాద గోవర్ధన్ గౌడ్ మేడారం గ్రామ సర్పంచ్ గొంగడాల వెంకటయ్య



యాదవ్ వద్దిపట్ల గ్రామ సర్పంచ్ ఆర్ శ్రీనివాస్ యాదవ్ గుడిపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దిమడుగు సుధీర్ కుమార్ రామావత్ శ్రీను నాయక్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తోటకూరి పరమేష్ యాదవ్ మేడారం నాయకులు సత్యం మాజీ ఎంపిటిసి మేడారం అంజయ్య మాజీ ఎంపిటిసి నక్క రాములు సైదులు చంద్రమౌళి ఎర్ర యాదగిరి వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మేడారం గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి పట్టణంలో ఎండాకాలం నీటి సమస్య ఉండకూడదు

సర్పంచ్ పసునూరి యుగేంధర్ రెడ్డి



దేవరకొండ, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
కొండమల్లేపల్లి పట్టణం 8వ వార్డులో పాడైపోయిన బోరును ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య రాకుండా రిపేరు చేయించి తిరిగి నీటి సదుపాయం కల్పించారు. కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేంధర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఎండాకాలం నీటి సమస్య రాకూడదు, ప్రతి వార్డులో జనానీ కి నీటి సమస్య రాకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్స్ గంట మల్లేష్, బిజిలి లింగం, వస్కుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష రాజకీయాల్లోకి గుత్తా అమిత్!

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ.. కుదరకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో
- తనయుడి రాజకీయ భవిష్యత్తుపై స్పష్టతనిచ్చిన సుఖేందర్ రెడ్డి
- ఎక్కడి నుండి పోటీ చేస్తారని రాజకీయ వర్గాల్లో చర్చ



నల్లగొండ టౌన్, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)
శాసనమండలి చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశంపై క్లారిటీ వచ్చింది. వచ్చే అసెంబ్లీ కుదరకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమని తండ్రి గొప్ప సుఖేందర్ రెడ్డి స్పష్టతనివ్వడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. అయితే అమిత్ రెడ్డి ఎక్కడినుండి పోటీ చేస్తారనే దానిపై ప్రధాన చర్చ నడుస్తోంది.



## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

నల్లగొండ బ్యూరో, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కోర్సులను నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ లైజెన్ ఆఫీసర్ డాక్టర్ బి ధర్మ నాయక్ తెలిపారు. శుక్రవారం నలగొండ రీజనల్ స్టడీ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్నదని ఇక్కడ విద్యను అభ్యసించిన వారు తమ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. తమ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వీసి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ తో అంబేద్కర్ యూనివర్సిటీ ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. దీని ద్వారా అంబేద్కర్ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులకు ఉచితంగా నైపుణ్య శిక్షణ కోర్సులు నేర్చుకోవచ్చు అన్నారు. నల్గొండ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్థికంగా స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు సమీపంలోని స్టడీ సెంటర్ ను సంప్రదించాలని సూచించారు.



## చెన్నైలో రోడ్డు ప్రమాదంలో గంగదరి అశోక్ మృతి

నల్గొండ టౌన్, మార్చి 6 (వార్త వేదిక సూర్య):
ఫేజ్ 02 రోడ్డు రోడ్డు నెం 15 కు చెందిన గంగదరి వెంకటేశ్వర్లు కుమారుడు గంగదరి అశోక్ చెన్నైలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.

# మహిళా సాధికారతకు మనమంతా బాసటగా నిలవాలి

- మార్చి 8న మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి పిలుపు



మైలర్ దేవ్ పల్లి, మర్చి 06 (వార్త వేదిక సూర్య) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నట్లు నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి కాలనీలో ఉన్న శ్రీ మార్కండేయ ట్రస్ట్ భవనంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నవ యువ యూత్ క్లబ్ మరియు మానవ సేవే మాధవ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ సహకారంతో ఈ వేదికను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. మహిళలు కేవలం కుటుంబాన్ని నడిపించే శక్తి మాత్రమే కాకుండా విద్య, వైద్యం, రాజకీయాలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేస్తూ దేశాభివృద్ధికి దోహదపడుతున్నారని కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా సేవా భారతి విద్యార్థులచే ప్రదర్శించబడే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. మహిళల ప్రతిభను ప్రతిబింబించేలా పలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు, హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. వేదికను అందించిన శ్రీ మార్కండేయ ట్రస్ట్ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### నూతనంగా బాధ్యతలు తీసుకున్న సీఐ రామకృష్ణను కలిసిన

# మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల



సికింద్రాబాద్, మార్చి 06(వార్త వేదిక సూర్య) చిలకలగూడ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా శ్రీ రామకృష్ణ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, శుక్రవారం మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రజల భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. చిలకలగూడ పరిధిలో ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలని సీఐ రామకృష్ణ గారికి ఆకాంక్షలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, శైలెందర్, రవీంద్ర సాగర్, కృష్ణ ముదిరాజ్, చిట్టి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్



సికింద్రాబాద్, మార్చి 06(వార్త వేదిక సూర్య) సోమాజిగూడ డివిజన్ క్షత్రియ హోటల్ శ్రీశీఅయి బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం ముందస్తుగా మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా బీజేపీ రాజ్యసభ సభ్యురాలు బాన్సురి స్వరాజ్, మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తో కలిసి పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా బీజేపీ రథసారధి ఎన్.రామచందర్ రావు, డికె అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోండా మార్కెట్ డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ స్థానిక బీజేపీ నేతలు మహిళలు పాల్గొన్నారు

# కాకి ఈశ్వర్ కుమారుడి వివాహానికి మాజీ మేయర్‌కు ఆహ్వానం

### బడంగ్పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డిని

### కుమారుడి పెళ్లికి ఆహ్వానించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



మహేశ్వరం, మార్చి 6 (వార్తా వేదిక సూర్య) మహేశ్వరం నియోజక వర్గం బడంగ్పేట్ మాజీ మేయర్ కి పెండ్లి పత్రిక ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ . తమ కుమారుడి వివాహము కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ యువ నాయకులు ముచ్చింతల శీను వివాహానికి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా ముచ్చింతల శీను, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్‌లో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక ప్రారంభం

### పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం





మైలర్ దేవ్ పల్లి, మర్చి 6 (వార్త వేదిక సూర్య) : రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో 99వ రోజు ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా మొదటి రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మకరందు, రాజేంద్రనగర్ సర్కిల్ కమిషనర్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, నిర్దేశించిన డస్ట్‌బిన్‌లలోనే వేయాలని జోనల్ కమిషనర్ మకరందు సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం కూడా బాగుం టుందని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు కాలనీలు, రోడ్లు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ప్రజా పాలనా కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులు వెల్లడించారు. స్థానిక ప్రజలు కూడా పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అనంతరం అక్కడికి వచ్చిన సిబ్బందితో కలిసి అధికారులు పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా బాధ్యతగా వ్యవహరిస్తామని రాజేంద్రనగర్ సర్కిల్ కమిషనర్ సురేందర్ రెడ్డి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన కోమటిరెడ్డి లక్ష్మి

చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మేనకోడలు వివాహం మేడ్చల్ కొంపల్లి లోని ఎమ్మెస్సార్ కన్వర్షన్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వారితో పాటు నూతన వధూవరు లను ఆశీర్వదించిన వారిలో చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు దంపతులు, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ సభ్యులు వర్కాల రవి గౌడ్, గుర్రం వెంకటేష్, బొడిగె బాలకృష్ణ, చెవగొని వెంకటేష్ గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, బొబ్బిళ్ళ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండ గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా, కేసు నమోదు

వలిగొండ, మార్చి 6 (వార్తా వేదిక సూర్య) వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామ శివారులో మూసీ నది నుండి ఇసుక అక్రమంగా రవాణా చేయబడుతుందని పక్కా సమాచారంతో శుక్రవారం వలిగొండ ఎస్సై, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఇసుకతో నిండిన రెండు ట్రాక్టర్లను గుర్తించారు. వేములకొండ గ్రామానికి చెందిన పులి పలుపుల శివ, మంటిపల్లి రమేష్ లకు చెందినవిగా వెల్లడించారు. మూసీ నది నుండి అక్రమంగా ఇసుకను తవ్వి, రవాణా చేస్తున్నారని పోలీసులు తెలిపారు. రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై వి యుగేందర్ గౌడ్ తెలిపారు.

# మహేశ్వరం మోడల్ స్కూల్‌లో విధుల్లో నిర్లక్ష్యం

### విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం





మహేశ్వరం, మార్చి 6 (వార్తా వేదిక సూర్య) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరీ 25వ తేది 2026 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయినాయి. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకి సంబంధించిన పరీక్షలు కాబట్టి రాష్ట్ర స్థాయి అధికారులు,ప్రతి జిల్లా నుంచి కలెక్టర్లు, ఎస్పీలు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలిస్తూ పరీక్షలు సజావుగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క పరీక్ష కేంద్రంలో నిర్లక్ష్యం వలన ఏదైనా పొరపాటు జరిగితే లక్షలాది మంది విద్యార్థులపై ప్రభావం చూపెడుతుంది, మహేశ్వరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రంలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు తీసుకోవడానికి మోడల్ స్కూల్ చీఫ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఇ.గోపి, పోలీస్ స్టేషనుకి రాకుండా పరీక్షా కేంద్రానికి ఉదయం 8.45 గంటలకు చేరుకోకుండా 10.15 లకు చేరుకున్నాడు.విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాలుపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు తల్లితండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఒక రిపోర్టర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి కి ఫోన్ కాల్ చేసి అడగగా.. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యపు సమాధానం లేట్ అయిన విషయం వాస్తవమే ఎగ్జామ్స్ సాఫీగా జరిగాయి పేపర్ స్టేట్మెంట్లలో మరి ఈ వార్త రాయొచ్చా అని అడగగా వేసుకోండి అని సమాధానం ఇచ్చాడు పోలీస్ స్టేషన్ కస్టర్డ్ నరసయ్యను ఫోన్ కాల్ చేసి అడగగా మేము రోజు లాగా బందోబస్తు వచ్చి 8:30 వరకు సెంటర్లో పేపర్స్ అందజేసి వెళ్లడం జరిగింది అని వివరణ ఇచ్చాడు దీనిపై ఎవరి నిర్లక్ష్యం ఉంది ఒక రిపోర్టర్ కి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఏంటి దీని వెనకాల ఎవరి హస్తం ఉంది విద్యార్థుల భవిష్యత్తు ఏమైపోవాలి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవ ఆహ్వాన శుభపత్రికను అవిష్కరించిన.. నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

-నల్లగొండ టౌన, మార్చి 6 (వార్త వేదిక సూర్య)





# నల్గొండలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



నల్లగొండ బ్యూరో, మార్చి 6 (వార్తా వేదిక సూర్య) నల్గొండ పట్టణంలోని ఎన్‌జీ కాలేజీలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొని జనసేన పార్టీకి సభ్యత్వం పొందారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నల్గొండలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడం, పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి జన సేన పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల మల్లేష్ కాంపల్లి వెంకట్. రాంబాబు కుమారస్వామి. జి సురేష్ కుమార్ గౌడ్. జానీ వీర మహిళ రేఖ, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎంజీయూలో పీహెచ్‌డీ నోటిఫికేషన్ విడుదల చేయాలని రిజిస్ట్రార్‌కు వినతి

నల్లగొండ బ్యూరో, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)




మహాత్మా గాంధీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశాల నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అంజి రెడ్డి కి వినతిపత్రాన్ని ఎంజీ యూనివర్సిటీ బీఆర్ఎస్వి అధ్యక్షులు వాడపల్లి నవీన్ అందజేశారు. ఈ సందర్భంగా వాడపల్లి నవీన్ మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాలుగా పీహెచ్‌డీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం వల్ల అనేక మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధనాభిలాషులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా నెట్, సెట్, జె ఆర్ ఎఫ్ అర్హతలు సాధించిన విద్యార్థులు పీహెచ్‌డీ ప్రవేశాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అర్హతలు సాధించినప్పటికీ యూనివర్సిటీ నోటిఫికేషన్ లేకపోవడంతో వారు తమ పరిశోధన ప్రయాణాన్ని ప్రారంభించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలు ఇప్పటికే పీహెచ్‌డీ నోటిఫికేషన్లు విడుదల చేసి అడ్మిషన్లు చేపడుతున్నాయని, విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ కూడా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరలో పీహెచ్‌డీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేసి అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. విద్యార్థుల ఉన్నత విద్య, పరిశోధన అవకాశాలు ఆలస్యం కాకుండా ఉండేలా యూనివర్సిటీ యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయకులు సిద్దు, అరుణ్, శంకర్ తదితరులు ఉన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్



దేవరకొండ, మార్చి 6 (వార్త వేదిక సూర్య): వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.అయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పిడుగురాళ్లలో జనసేన ఉద్యమి సభ్యత్వం ప్రారంభం

**సభ్యత్వ స్టాల్‌ను ప్రారంభించిన కామిశెట్టి రమేష్**

పిడుగురాళ్ల, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)

పిడుగురాళ్ల పట్టణంలో 16వ వార్డు జనసేన నాయకులు పెడకొలిమి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యమి సభ్యత్వం 3వ స్టాల్ ను పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ ప్రారంభించారు. జనసేన 'ఉద్యమి' సభ్యత్వం అనేది పార్టీ సిద్ధాంతాలను నమ్మి, క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే క్రియాశీలక కార్యకర్తలను గుర్తించి, వారి కుటుంబాలకు భరోసా కల్పించడానికి ఏపీ డిప్యూటీ సీఎం మరియు జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కల్యాణ్ ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగం గా గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యత్వ నమోదు ఇంచార్జి, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు, నియోజవర్గ ఐటీ కోఆర్డినేటర్ మునగా వెంకట్, జనసేన పార్టీ పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల ఖాసీం, ప్రోత్సాహం తో పిడుగురాళ్ల జనసేన నాయకులు16వ వార్డు ఇంచార్జ్ పెడకొలిమి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కిరణ్ ఆటో మొబైల్ ఎదురు గా సభ్యత్వ నమోదు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.

# రాజ్యసభకు ఇవాళ నితీష్, రేపు చంద్రబాబేనా?

విజయవాడ, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)

బీహార్ రాజకీయాల్లో అజేయుడిగా నిలిచిన నితీష్ కుమార్, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడం భారత రాజకీయాల్లో ఒక కీలక మలుపు. రాజ్యసభ ఎన్నికల్లో ఆయన స్వయంగా నామినేషన్ దాఖలు చేయడంతో, బీహార్‌లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడబోతోందనేది స్పష్టమైంది. ఏపీలో కూడా జూన్ లోపు నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు ఉండటంతో.. నెక్స్ట్ చంద్రబాబు కూడా ఢిల్లీకి వెళ్తారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. చంద్రబాబు నాయుడుకు ప్రస్తుతం 75 ఏళ్లు. నితీష్ కుమార్ కూడా దాదాపు అదే వయస్సులో ఉండటంతో ఈ పోలిక సహజంగానే వస్తోంది. ఏపీలో గత కొంతకాలంగా లోకేష్ ఎలివేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో లోకేష్ ప్రాధాన్యత పెరగడం, ముఖ్యమైన శాఖల నిర్వహణ, విదేశీ పర్యటనల్లో రాష్ట్ర ముఖచిత్రంగా మారడం చూస్తుంటే.. ఆయనను సీఎం పీఠంపై కూర్చోబెట్టి బాబు కేంద్రానికి వెళ్తారనే చర్చకు బలం చేకూరుస్తోంది. అయితే, నితీష్ లాగా చంద్రబాబుకు ఇది విశ్రాంతి సమయం కాకపోవచ్చు. బీహార్, ఏపీల మధ్య ఉన్న అతిపెద్ద వ్యత్యాసం బీజేపీ బలం . బీహార్‌లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది, నితీష్ కుమార్ పార్టీ ( జూనియర్ భాగస్వామిగా మారింది. అక్కడ నితీష్ వైదొలగడం బీజేపీకి అనివార్యమైన అవసరం. కానీ ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి భిన్నం. ఇక్కడ బీజేపీ ఒక మైనర్ పార్టీ. చంద్రబాబు నాయుడు కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాదు, కూటమికి అసలైన సారథి. బాబు లేకుండా ఏపీలో కూటమి మనుగడ కష్టమని బీజేపీకి కూడా తెలుసని భావిస్తున్నారు. నితీష్ కుమార్ ఇటీవలి కాలంలో కొన్ని ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. విచిత్రంగా ప్రవర్తిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయి. దీనికి భిన్నంగా చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయస్సులోనూ అత్యంత చురుకుగా పనిచేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పాలనాపరమైన సమీక్షలు, జిల్లాల పర్యటనలతో ఆయన బిజీగా ఉంటున్నారు. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి ఆరోగ్య ఇబ్బందులు లేకపోవడం, ఆయన తన పదవిని వదులుకునే అవకాశం లేదని స్పష్టం చేస్తోంది. చంద్రబాబు నాయుడుకు ఢిల్లీ రాజకీయాలంటే ఎప్పుడూ ఒక రకమైన విముఖత ఉంది. 1996లోనే ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా కాదనుకుని రాష్ట్ర రాజకీయాలకే పరిమితమైన చరిత్ర ఆయనది. ప్రస్తుత పరిస్థితుల్లో అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం ఆయన కలలు. ఇవి ఇంకా ఒక కొలిక్కి రాకుండా ఆయన ముఖ్యమంత్రి బాధ్యతల నుంచి తప్పుకుంటారన్నది ఊహించలేం. నితీష్ కుమార్ లాగా అన్ని సభల్లో సభ్యుడిగా ఉండాలి అనే వ్యక్తిగత మైలురాళ్ల కంటే, రాష్ట్ర పునర్నిర్మాణమే బాబు ప్రాధాన్యత. లోకేష్ ముఖ్యమంత్రి అవుతారనే చర్చ నిజమే అయినప్పటికీ, అది చంద్రబాబును ఢిల్లీకి పంపడం ద్వారా జరుగుతుందా అనేది అనుమానమే. చంద్రబాబు కనీసం 2029 వరకు ముఖ్యమంత్రిగా ఉండి, పాలనలో లోకేష్‌కు పూర్తి పట్టు వచ్చాక, పార్టీ శ్రేణులు , కూటమి భాగస్వామి పవన్ కళ్యాణ్ అంగీకారంతోనే మార్పు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న రాజకీయ అనిశ్చితిలో బాబు తప్పుకుంటే అది కూటమికి నష్టం చేస్తుందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ దంత వైద్యుల దినోత్సవం

**డాక్టర్ అడ్డాల సేవలు ఆదర్శనీయం...**

**అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు**



కాకినాడ, మార్చి 6 (వార్త వేదిక సూర్య):

స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ దంత వైద్యుల దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ దంత వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దంత వైద్య నిపుణులు డాక్టర్ అడ్రస్ సత్యనారాయణ నోటి పరిశుభ్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. తదుపరి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ గత మూడు దశాబ్దాలుగా ఆయన స్థాపించిన శ్రీ సత్య దంత వైద్యశాలలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తునే, కాకినాడ మరియు పరిసర గ్రామ ప్రాంతాల్లో ఎన్నో వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మంది కి దంత వైద్య సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఆయన దంత వైద్య ప్రతిభ మరియు సామాజిక సేవలకు గాను మన రాష్ట్ర ప్రభుత్వంచే రెండు సార్లు ఉత్తమ దంత వైద్యునిగా ప్రశంస పత్రాలు, అలాగే జాతీయ స్థాయిలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జాతీయ సమావేశాలలో నాలుగు సార్లు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. ఆదిత్య కళాశాలవిద్యార్థులకే కాకుండా కళాశాల ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రత్యక్ష శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు దత్తత గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాల ద్వారా గ్రామ ప్రజలకు రెండు దశాబ్దాలకు పైగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. తన వృత్తి తో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ అడ్డాల సేవలు ఆదర్శనీయమని డాక్టర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ అడ్డాలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**



వనపర్తి, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం లో పాల్గొని.పలు అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశాలలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు.దఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహం.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మహబూబ్నగర్ శాసనసభ్యులు ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి .వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ .మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఊబేదుల్ల కోత్వాల్ .రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి.ఐదు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.అటవీ శాఖకు సంబంధించిన చిన్న సమస్యల పైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో అవి ఏళ్ల తరబడిగా అపరిష్కృతంగానే ఉంటున్నాయని ఆయన మంత్రిగారు దృష్టికి తీసుకువచ్చారు.జిల్లా హాస్పిటల్స్ లో అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే వారిని హైదరాబాద్ సిఫారసు చేస్తున్నారని ఆస్పత్రులలో కావలసిన అన్ని సదుపాయాల ఏర్పాటు కోసం మంత్రిగారి దృష్టి సారించారని ఆయన కోరారు.సమృద్ధిగా యూరియా ఉన్న చిన్న చిన్న సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆన్లైన్ బుకింగ్ లాంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి బేస్మెట్ లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో పూర్తిస్థాయి అవగాహన లేదని లబ్ధిదారులకు అందుకు సంబంధించిన అవగాహన కల్పించేలా చూడాలని ఆయన సూచించారు.వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొన్ని ప్రాంతాల్లో ఒకలాగా మరికొన్ని ప్రాంతాల్లో ఇంకోలా ఉందని అలాంటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు.ప్రజా రవాణాలకు సంబంధించి ఆటోలలో ఇతరత్రా రవాణా వాహనాలలో ఎక్కువమందిని కూర్చోబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారని =ూ అధికారులు దృష్టి సారించి ప్రమాదాల నివారణ పై చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి.**

**పిజిఆర్ఎస్ కు 54 అర్జీలు**

**అందులో రెవెన్యూ క్లినిక్ కు 13 అర్జీలు**

**అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్**



అల్లూరి జిల్లా పాడేరు, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 54, రెవెన్యూ క్లినిక్ కు 13 వినతులు వచ్చాయని అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ తెలిపారు.ఈ వినతుల స్వీకారణలో పాడేరు ఇంచార్జ్ ఆర్డీవో ఎమ్ వివిఎస్ లోకేశ్వరరావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంఠం రావు, సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కరం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా మండల పరిధిలో గల భూ సంబంధిత, ఇతర సమస్యలను మండల స్థాయిలో పరిష్కార దిశగా చూడాలని సూచించారు. అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని అర్జీదారులకు అసిస్టెంట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ ఖచేస్తుందని ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ సచివాలయం నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ సచివాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులు లతో నిర్దేశించిన సిబ్బంది స్వయంగా ఫోన్ చేసి అర్జీ దారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించా లని సమస్య ఎందుకు పరిష్కారం కాదో అందుకు తగిన ఆధారాలతో బాధ్యతగా ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించేటప్పుడు కచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డులను ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వాన్ని వీడాలన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో జిల్లాలో ఉన్న ప్రతి మండలంలో పి జి ఆర్ ఎస్ లో పాల్గొని అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, అర్జీదారులు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కరించడం వలన అర్జీదారులకు జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే వ్యయ ప్రయాసలు , దూరాభారం తగ్గుతుందన్నారు.మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించుటలో కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు.

# టీడీపీకి కార్యకర్తలే నిజమైన హీరోలు



- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత మీదే
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత టిడిపి కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి
- పార్టీ అభ్యున్నతికి మీరే స్ఫూర్తిగా నిలవాలి
- రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ కమిటీ సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, మార్చి 6 (వార్త వేదిక సూర్య):

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన హీరోలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కార్యకర్తల కృషియే ప్రధాన కారణం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టిన టీడీపీ కార్యకర్తల సేవలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ వారిని ప్రశంసించారు. విజయవాడ లోని మంగళగిరి టీడీపీ కార్యాలయంలో రాష్ట్రంలోని నియోజవర్గాల వారిగా ఎంపిక చేసిన టీడీపీ మండల కమిటీ సభ్యులతో శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపుకు కీలక పాత్ర పోషించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ కమిటీ సభ్యులకు సూచించారు. పార్టీ అభ్యున్నతికి కార్యకర్తలే నిజమైన హీరోలని ఆయన అన్నారు. ప్రస్తుతం రాబోయే కార్పొరేషన్ మున్సిపల్ జిల్లా పరిషత్ మండల పరిషత్ పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులే గెలుపొందేలా క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన ఆర్థిక విధ్వంసం తో పాటు రాష్ట్ర వెనుకబాటుకు కారణమైన విధానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధికి టిడిపి కార్యకర్తలే గ్రామాల్లో బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణిచివేస్తాం

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

వనపర్తి, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)

ప్రకృతి సంపదల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. వీపనగండ్ల తూముకుంట వాగు వద్ద 9 ట్రాక్టర్లు సీజ్ నిందితులపై కేసులు నమోదు జిల్లాలో 3 రోజుల్లో 30 ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష లేదు ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేసి ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అణిచివేస్తామని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా వీపనగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. తూముకుంట వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ, సుగంధ రత్నం, వీపనగండ్ల ఎస్సై, రాణి, పోలీసులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 9 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునీత రెడ్డి, ఐపీఎస్., తెలిపారు. గత మూడు రోజుల వ్యవధిలోనే జిల్లాలో 30 కేసులు నమోదు ఒక వీపనగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక 15 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ తవ్వకం లేదా రవాణాకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తిస్తే ట్రాక్టర్లు, వాహనాలను తక్షణమే స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాలో పాల్గొనే వారు వాహనాలు సీజ్ కావడం, కేసులు నమోదు కావడం వంటి తీవ్ర పరిణామాలు తప్పవని గుర్తుంచుకోవాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, ఎవరు చట్టాన్ని అతిక్రమించినా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

ప్రకృతి సంపదలను అక్రమంగా దోచుకోవడం వల్ల పర్యావరణ సమతుల్యతకు తీవ్ర భంగం కలుగుతుందని, భవిష్యత్ తరాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశముందని అందువల్ల ప్రజలు చట్టాలను గౌరవిస్తూ ఇసుక అక్రమ తవ్వకం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకం లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, చట్ట అమలులో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రజల సహకారంతోనే అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టగలమని ఆమె పేర్కొన్నారు.





# హుజురాబాద్ నియోజకవర్గం సమస్యలు పరిష్కరించండి

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం లో పాల్గొన్న**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**పెండింగ్ పనులతో పాటు అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి**

హుజురాబాద్, మార్చి 6 (వార్త వేదిక సూర్య):

నియోజకవర్గం లోని అన్ని రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్లో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంకకు రోడ్ల కోసం 30 కోట్లు మంజూరు చేసి ఉందని, ఆ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని ఆర్ అండ్ బి అధికారులకు చెప్పి వెంటనే పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. కలువల ప్రాజెక్టు కింద సుమారు 8 ఎకరాల సాగు ఉందని 18 వేల కోట్లతో పూర్తిస్థాయిలో కలువల ప్రాజెక్ట్ నిర్మిస్తే కొన్ని వందల సంవత్సరాలు రైతులకు ఇబ్బంది కాకుండా ఉంటుందని వెంటనే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే హుజురాబాద్ లో మినీ స్టేడియం కోసం పది కోట్లు బిఆర్ఎస్ ప్రభుత్వంలో టెండర్ పిలిచామని సుమారు 20% పనులు కూడా పూర్తయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని మధ్యంతరంగా ఆపివేశారని వెంటనే స్టేడియం పనులు పూర్తిచేస్తే ఇక్కడ క్రీడాకారులకు చాలా ఉపయోగకరంగా ఉండడంతో పాటు వాకర్స్ కూడా ఉపయోగంగా ఉంటుందన్నారు. హుజురాబాద్ జమ్మికుంట పట్టణాలలో వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా కూడా చూసుకోవాలని అన్నారు. జమ్మికుంటలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ ల కొరత ఉందని వెంటనే గైనకాలజిస్టును తీసుకువస్తే పేద ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసియు అన్ని విధాల సిద్ధంగా ఉందని కేవలం రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కమలాపూర్ లో బస్టాండ్ ఒక కోటి 70 లక్షల తో నిర్మాణం జరిగిందని, ఇంకో కోటిన్నర కేటాయిస్తే పూర్తిస్థాయిలో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందన్నారు. సిర్సపల్లి డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వల్ల హుజురాబాద్ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతారని వెంటనే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని అన్నారు. ఇల్లంతకుంట మండలంలో కూడా పోలీస్ స్టేషన్ తో పాటు ఎంపీడీవో కార్యాలయం ఎమ్మార్వో కార్యాలయం లేదని వాటికి కూడా నిధులు కేటాయిస్తే పూర్తి అవుతుందన్నారు.

# స్మశాన వాటికలో అక్రమ నిర్మాణాల తొలగింపు

సికింద్రాబాద్, మార్చి 6 (వార్తా వేదిక సూర్య)

బోయిన్ పల్లిలో హిందూ స్మశాన వాటికకు కేటాయించిన స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కంటోన్మెంట్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తొలగించారు. స్మశాన వాటిక కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇటీవల రెవెన్యూ కంటోన్మెంట్ అధికారులు సర్వే నిర్వహించి అన్యాక్రాంతమైన మూడెకరాల 20 గుంటల స్థలంలో ఉన్న అక్రమ నిర్మాణాలు, పశువుల పాక నిర్మాణాన్ని తొలగించారు. కంటోన్మెంటుకు చెందిన రక్షణ శాఖ స్థలాన్ని 4 ఎకరాల స్థలాన్ని హిందూ స్మశాన వాటిక కోసం కేటాయించామని, కంటోన్మెంట్ బోర్డు అధికారులు తెలిపారు. హిందూ స్మశాన వాటిక స్థలంలో పశువుల పాకను అక్రమంగా నిర్మించారని, వాటిని పూర్తిగా తొలగించడం జరిగిందని, ఈ స్థలంలో మరోసారి జోక్యం చేసుకుంటే బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రక్షణ శాఖ భూములను అన్యాక్రాంతం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. స్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలంలో ఇతర నిర్మాణాలు చేపట్టి ఇబ్బందులకు గురి చేస్తే సరికాదని హెచ్చరించారు.

# ప్రజాపాలన - పట్టణ ప్రణాళిక

## ▸▸ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట మార్చి 6 (వార్తా వేదిక సూర్య):** పట్టణంలోని యాదగిరిపల్లి 2వ వార్డులో ప్ర జాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఘనంగా ప్రారంభించారు. సందర్భంగా సమావేశంలో పాల్గొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత మున్సిపల్ డోజర్ ప్రారంభించగా ,చైర్మన్ వాణి, భరత్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్మికుల తో కలసి చీపురు పట్టి చెత్తను ఉడ్చారు. ఆ తట్టను ఎత్తి చెత్తను ఆటోలో పోశారు.. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..ప్రజల సంక్షేమమే ల క్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 9 9 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపా రు. పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన, అభివృద్ధి చెందిన యాదగిరిగుట్టను నిర్మిం చగలమని చెప్పారు.ప్రతి వార్డులో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధి కారులు కృషి చేయాలని సూచించారు.







మున్సిపల్ కార్మి కులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉ ంచేందుకు చేస్తున్న సే వలు ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజలు కూడా పరిశుభ్రతపై అవగాహన కలిగి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సహకరించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధి కోసం ఎ ల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉం టానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లింగస్వామి స్థానిక తహసిల్దార్ గణేష్ నాయక్ మరియు వార్డు కౌన్సిలర్లు పారిశుద్ధ్య కార్మికులు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాలను పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్ , మార్చి 06 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం లోని జయ కన్వెన్షన్ హాలులో శు క్రవారం జరిగిన చండూరు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సాపిడి రాములు కుమార్తె వివా హ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకి ఈశ్వర్ కుమారుడు వివాహానికి కేఎల్ఆర్ కు ఆహ్వానం



**మహేశ్వరం, మార్చి 06 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజక వర్గం తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,కి పెండ్లి పత్రిక ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ . తమ కుమారుడి వివాహానికి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్, మహేశ్వరం గ్రామ మాజీ ఉప సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్ . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ యూత్ అధ్యక్షులు స్వర్ణ గంటి ఆకాష్ .తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు వైస్ చైర్మెన్ ఇఫ్తార్ విందు



**మోత్కూరు, మార్చి 06 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని అంగడి బజార్ లో ఉన్నటువంటి మసీదులో ముస్లిం సోదరులకు శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా ఇఫ్తార్ విందును ఇచ్చారు.అనంతరం ముస్లిం సోదరులు ఆయనను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ, ఇర్ఫాన్ కాసిం , జమాల్, మజీద్ , అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా పాలన ప్రగతికి ప్రణాళిక

### ▸▸ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య

**మోత్కూరు, మార్చి 06 (వార్త వేదిక సూర్య):** ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజాపాలన ప్రగతికి ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న లు అన్నారు. శుక్రవారం నాడు ప్రజా పాలన ప్రగతికి ప్రణాళిక మార్చి 06 నుంచి జూన్ 12 వరకు నిర్వహించే (99రోజుల) ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక 6 వార్డులోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుంచి ఇందిరా నగర్ కాలనీ (నార్కట్ పల్లి ) చౌరస్తా వరకు భారీ ర్యాలీని నిర్వహిం చారు. అనంతరం మున్సిపల్ అధికారులు ప్రజాప్ర తిని ధులు ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంద ర్భంగా చైర్ పర్సన్, వైస్ చైర్మెన్ లు మాట్లా డుతూ రాష్ట ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే ప్రధాన ఉ




ద్దేశమన్నారు. అదేవిధంగా పట్టణంలో నెలకొన్న ఏలాంటి సమస్యలైన ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ వార్డు కౌన్సి లర్లు కురిమిళ్ళ ప్రమీల రాములు, సుల్తాన్ స్వామి,




కొండ శోభ సోమల్లు, మొగుళ్ళ అనురాధ, గనగాని శైలజ నర్సయ్య,గౌడ్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, బీసు శ్రీకాంత్ గౌడ్, నల్ల మధు, కారుపోతుల వెంకన్న గౌడ్ మెంట రమణ,నగేష్ స్థానికులు గడ్డం లక్ష్మయ్య ,మున్సిపల్ , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లకు వినతి

**మోత్కూరు, మార్చి06( వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో చేనేత కార్మి కుల సంక్షేమ కోసం, అభయ హస్తం కేంద్ర ప్రభు త్వం ప్రకటించిన పథకాలు వాటి అమలులో జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని అసెంబ్లీ శా సనమండలిలో ప్రస్తావించాలని సిపిఐ రాష్ట్ర కా ర్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లకు శుక్రవా రం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చేనేత కార్మికులు తాము చేసిన కూలీ నుండి 8 శాతం నిధుల క్రింద 1200, అనుబంధ కా ర్మికులు 800 బ్యాంకులలో జమ చేస్తే రాష్ట్ర ప్ర భుత్వం నుండి చేనేత కార్మికులకు 24 నెలల నుండి ప్రభుత్వం నిధులు విడుదల చేయటం లేదని అన్నారు. జియో టాక్ ఉన్న చేనేత కార్మికుడికి ప్రతి సంవత్సరం 18 వేల రూపాయలు అనుబంధ కా ర్మికుడికి 6000 చొప్పున సంవత్సరానికి రెండు విడతలు కార్మికుల ఖాతాలో వేస్తామని నేటికి జాడ పత్తా లేదన్నారు . చేనేత వృత్తి చేస్తూ మరణించిన




చేనేత కార్మికులకు ఎల్ఐసి ద్వారా 59 సంవ త్సరాలు నిండిన వారికి ఐదు లక్షల బీమా, చేనేత కార్మికులు అకాల మరణం పొందితే ఏ వయసుతో సంబంధం లేకుండా 5 లక్షల బీమా టెస్కో ద్వారా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని, నేడు ఆ ఊసే లేదన్నారు. చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించుటకు అన్ని రకాలుగా చర్యలు కుంటా మని తెలియజేసిందని , నేడు కార్మికులకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుకున్నారని ఆవే దన వ్య క్తం చేశారు. 2017 సంవత్సరం నుండి తీసుకున్న లక్ష రూపాయల లోపు రుణాలను పూర్తిగా మాఫీ చే స్తామని ప్రకటించిందని నేడు కొంతమంది




మాత్రమేరుణమాఫీ చేసి మరి కొంతమందికి రు-ణమాఫీ చేయకపోవడం దారుణమన్నారు. 2013 సంవత్సరంలో చేనేత సహకార సంఘాలు ఎన్నికలు నిర్వహించి ఆ తదుపరి ఇప్పటివరకు ఎన్నికలు జరగలేదని ఈ ఎన్నికలను తక్షణమే జరిగే విధంగా , పెండింగ్ లో చేనేత కార్మిక సమస్యలు అన్నింటిని శాసనసభ, శాసన మండలిలో ప్రభుత్వాన్ని ప్ర శ్నించి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేసినట్లు లక్ష్మీ నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు జల్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్

### - ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ

**చౌటుప్పల్, మార్చి06( వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ అం దిస్తుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సి ంహ్మ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 100కేవి ట్రాన్స్ ఫార్మర్ ను శుక్రవారం ఆ యన ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వి నర్సింహ్మ మాట్లాడుతూ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూముల వద్ద లోవోల్టేజి సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దృష్టికి తీ సుకెళ్లానన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి, నూతన 100కేవి ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయించారన్నారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో రైతులకు లో వోల్టేజ్ సమస్య పరి ష్కారంతోపాటు నాణ్యమైన విద్యుత్ అం దుతు ందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారదలింగస్వామి, రాచకొండ భార్గవ్, రైతులు బత్తుల శ్రీహరి, ఐతరాజు సత్తయ్య, ఊదరి శంకర్, ఐతరాజు శ్రీనివాస్, రాచకొండ కృష్ణయ్య, కొంతం మాధవ రెడ్డి, కొంతం ఐతరాజు శంకర్,





పక్కీరు జయలక్ష్మి, కన్నెమోని సుగుణమ్మ, ఐతరాజు బక్కయ్య, కన్నెమోని శ్రీనివాస్, దాసరి శేఖర్, గునుగంటి బాలరాజు, దాచెపల్లి మనోహర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### • చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్, మార్చి 06 వార్తా వేదిక సూర్య.** పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావా లని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “99 రోజుల కార్యాచరణ ప్రణాళిక” (ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక) చౌటుప్పల్ పురపాలక సంఘంలో శుక్రవారం ఘనంగా ప్రార ంభించారు. కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మరి యు కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి, కొత్తగా ఏర్పడిన కౌన్సిల్ బృందం, ప్రజా ప్రతినిధులు పాల్గొ న్నారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశం: మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.

**ప్రతిజ్ఞ:** మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి కొత్తగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికుల చేత పట్టణ పరిశుభ్రత మరియు అభివృద్ధిపై ప్రతిజ్ఞ చేయించారు.

**ప్రజా ప్రతినిధుల ప్రసంగం:** ఈ సందర్భంగా చైర్ పర్సన్ మగుదాల పావని గారు మాట్లాడుతూ.. “అందరి సహకారంతో చౌటుప్పల్ పట్టణాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తాం. స్థానిక ఎమ్మెల్యే గారి సహకారంతో ‘స్వచ్ఛ చౌటుప్పల్’ సాధనకై శక్తివంచన లేకుండా కృషి చేస్తాం” అని తెలిపారు.వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ మాట్లాడుతూ.. “వేగంగా విస్తరిస్తున్న చౌటుప్పల్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత



మన అందరిపై ఉంది. అధికారులు, సిబ్బంది, మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ, తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పారిశుధ్య విభాగం అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు. ఇట్టి ప్రతిజ్ఞ కార్యక్రమం అనంతరం తంగడపల్లి ఐదో వార్డు బ్రహ్మంగారి గుడి దగ్గర ఉ న్నటువంటి రోడ్లను శుభ్రం చేసి, శత కుప్పను పూర్తిగా తొలగించడం జరిగింది, పరిసర ప్రాంత ప్రజలకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం బిపట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం అని కమిషనర్ తెలియజేయడం జరిగింది.

## ఇంటర్మీడియట్ పరీక్షలను తనిఖీ చేసిన తహశీల్దార్

**మోత్కూరు, మార్చి 06 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను శు క్రవారం తహశీల్దార్ పి.జ్యోతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలను వ్రాయాలని , మాల్ ప్రాక్టికల్స్ పాల్పడితే ఏమైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సూపరిండెంట్ పి విజయలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి ,డివో కవిత తదితరులు ఉ న్నారు. 8మంది గైర్హాజరు. ఇంటర్ ద్వితీయ ద్వితీయ సంవత్సరం శుక్రవారం జరిగినపరీక్షలలో జనరల్ గ్రూప్ లో 06 ఒకేషనల్ గ్రూప్ లో ఇద్దరు మొత్తం 8 మంది గౌర్హాజరు అయ్యారని చీఫ్ సూపరిండెంట్ పి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## అగ్ని ప్రమాధాలపై విద్యార్థులకు అవగాహన



**మోత్కూరు, మార్చి 06 (వార్తా వేదిక సూర్య):** అగ్ని ప్రమాదాలను నివారించుటకు ఏ ఒక్కరికైన పెద్ద కష్టమేమికాదని మోత్కూరు అగ్నిమాపక కేంద్రం ఎస్.ఐ. బీముడు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి.ప. ఉ. పా. ప్రధానోపాధ్యాయులు. దేవినేని అరవిందరాయుడు, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది డి నరేష్, బి రవీందర్ నాయక్, పి రామకృష్ణ, సిహెచ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా నిర్వహించాలి

### ▸▸ సిడిఎంఏ డిప్యూటీ డైరెక్టర్ జోష్ణ



**మోత్కూరు, మార్చి 06 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 99 రోజుల ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక ను పకడ్బందీగా నిర్వ హించాలని. జిల్లా ప్రత్యేక అధికారి, సిడిఎం ఏ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ జోష్ణ అన్నా రు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 6వ,వార్డులో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ , మేనేజర్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతిపై వెళ్తున్న కానిస్టేబుల్‌కి సన్మానం



**మోత్కూరు, మార్చి 06 ( వార్త వేదిక సూర్య ) :** మోత్కూరు ఎక్సైజ్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వినోద్ సింగ్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పై జిల్లా టాస్క్ ఫోర్స్ జనగాం కు బదిలీ కాగా, మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ వినోద్ సింగ్ కి పూలమాలలు, శాలువాలతో శుక్రవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ లు పి సత్య నారాయణ, కె క్రాంతి , హెడ్ కానిస్టేబుల్ సుభాష్ రెడ్డి, కానిస్టేబుల్ లు అజీజ్ ఊర్ రెహ్మాన్, రమేశ్ రెడ్డి, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామిని రథోత్సవం



**మోత్కూరు, మార్చి 06( వార్తా వేదిక సూర్య ):** మున్సిపల్ కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి రథోత్సవం పై శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి శ్రీకాంత్ చౌరస్తా, పాత బస్టాండ్, ఎస్.బి.ఐ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు. ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రుగౌడ్ మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా దేవాలయ కమిటీ సభ్యులు బుర్ర యాదయ్య, బయ్యన్ని రాజు, ఉయ్యాల అంజయ్య, బుర్ర కృష్ణ, గుండు శ్రీను నేత, మందుల సురేష్, బుర్ర నర్సయ్య, బిక్షపతి జనిగల శ్రీను, బిర్లపాటి మహేందర్ రెడ్డి, పట్టూరి శివ , బోయిని వెంకన్న, వంగాల బాబు, ఫాలోజు శేఖరా చారి, బందెల రవి, పోచం అంజయ్య, తొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సంపుటి : 1, సంచిక : 280
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శనివారం, మార్చి 7, 2026

## నూతన హోటల్‌ను ప్రారంభించిన సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి



**వలిగొండ:మార్చి 6 (వార్తా వేదిక సూర్య) :**వలిగొండ పట్టణ కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన భోజన టిఫిన్ హోటల్ ను స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రం మీదుగా ఎంతోమంది ప్రయాణికులు ప్రయాణం చేస్తూ ఉంటారు వారికి నాణ్యమైన భోజన సదు- పాయాన్ని కల్పించి నాణ్యమైన ఆహారాన్ని భోజన ప్రియులకు అందించాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్, కాసుల వెంకన్న, బత్తిని లింగయ్య, బందారపు లింగస్వామి, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండూరు అజయ్ కుమార్ గౌడ్, మారగోని నరసింహ, బెలిదే నాగేశ్వర్ , పోలెపాక జానకి రాములు ,కొండూరు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత



**యాదగిరిగుట్ట మార్చి 6 (వార్తా వేదిక సూర్య):**పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.మహిళా కండక్టర్ల కు చీరలు అందజేశారు. అనంతరం ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళ తో కలసి మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం మరియు సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు.అలాగే మహిళల కృషిని ప్రశంసిస్తూ, వారి అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట, మార్చి 6 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన ఆవుల భగవంతు గారి కుమార్తె వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో జరగగా అట్టివివామునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల నరేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం సతీష్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ వార్డు మెంబర్ చిన్నపాక రమేష్ ఆవుల లక్ష్మీనారాయణ సల్ల శ్రీనివాస్ ఆవుల సత్తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటి పన్నులపై మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

▸▸ హైదరాబాద్ తరహాలో విలీన పురపాలికల్లోని టాక్సులు తగ్గించాలి



**మహేశ్వరం, మార్చి 6 (వార్తా వేదిక సూర్య):**గ్రేటర్ హైదరాబాద్ లో విలీనమైన మున్సిపల్, కార్పొరేషన్లలో అధిక ఇంటి పన్నులు ఉన్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్, దృష్టికి తీసుకెళ్లిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.హైదరాబాద్ తరహాలోనే టాక్సులను సవరించాలని ఫోన్ లో కోరారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం సానుకూలంగా స్పందించారు.బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లు సహా జల్ పల్లి, తుక్కుగూడ విలీన మున్సిపాలిటీల్లో ఇంటి పన్నులపై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.రెవెన్యూ రికవరీ యాక్ట్ ఆర్ఆర్ఏ ద్వారా బకాయిదారులకు నోటీసులు ఇచ్చి జిహెచ్ఎంసి పన్నులను వసూళ్ల చేయాలని భావిస్తున్న వార్తల నేపథ్యంలో... ప్రభుత్వం దృష్టికి లక్ష్మారెడ్డి తీసుకెళ్లారు.విలీన పురపాలికల్లో గ్రామీణ ప్రజలపై పన్నుల భారం పడకుండా చూస్తానని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, హామీ ఇచ్చారు. హైదరాబాద్ తరహాలో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు జిహెచ్ఎంసి శివారు పురపాలికలు విలీనం చేసినట్లు మ- రోసారి కెఎల్ఆర్, స్పష్టం చేశారు.

# గ్రామలలో స్వచ్ఛత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య
- నూతన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**యాదాద్రి భువనగిరి / మార్చి 06 (వార్తా వేదిక సూర్య):** గ్రామలలో స్వచ్ఛత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలో నూతన పెట్రోల్ బంక్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా బంక్ యజమాని, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బుడిగా జంగల కాలనీలో జంగలలకు సం బంధించిన కార్యాలయాన్ని ప్రారంభించి వారి సమ స్యలు తెలుసుకున్నారు. అనంతరం బీర్ల ఫౌండేషన్ ఆధ్వ ర్యం లో ఏర్పాటు చేసిన వైకుంఠ రథాన్ని ప్రారం భించారు. మోటకొండూరు గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామంలో స్వచ్ఛత, పరిశు భ్రతతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు ముందుండాలని కోరారు.





ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ మండలాధ్యక్షులు కాలుగు బాలరాజు గౌడ్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, ఎంపీడీవో ఇందిరా, డిప్యూటీ తాహసిల్దార్ జయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, మహిళా మండల అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు నెమ్మని సుబ్రమణ్యం, ఉస్మానియా ఉద్యమకారుడు కంకల ఎలందర్, గ్రామశాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, మండల సేవాదళ్ అధ్యక్షులు జలతార్ రాజు యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు బోట్ల నగేష్, బుడిగే బాలరాజు గౌడ్, వాకిటి లింగారెడ్డి, స్వామి, సరిత మచ్చేందర్, ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శశిధర్ రెడ్డి, బొల్లేపల్లి శ్రీనివాస్, వంగాల మల్లేష్, బోట్ల సంజీవ, పంతంగి ఉదయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏం ఎన్ ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా అశోక్ చక్రవర్తి

**నారాయణ పేట, మార్చి 06 (వార్తా వేదిక సూర్య):** ఏం ఎన్ ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా అశోక్ చక్రవర్తి ఎన్నికయ్యారు నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన అశోక్ చక్రవర్తి తెలంగాణ రాష్ట్రానికి మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఇటీవల జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో ప్రచార కార్యదర్శి పదవికి ఐదుగురు పోటీపడగా అత్యధిక మెజారిటీతో అశోక్ చక్రవర్తి గెలుపొందారు.గత రెండున్నర సంవత్సరాలుగా మూఢనమ్మకాల నిర్మూలన కోసం అశోక్ చక్రవర్తి విశేషంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో పర్యటించారు. సౌత్ ఇండియాలో తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర ముంబై, కర్ణాటక బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం విజయవాడ మరియు రాయలసీమల్లోను అశోక్ చక్రవర్తి విశేషంగా పనిచేసారు. మొదట నారాయణ పేట జిల్లా ఏం ఎన్ ఎస్ ప్రధాన కార్యదర్శిగా ఉండి జిల్లానుండి మూఢనమ్మకాల నిర్మూలన సంఘం నిర్వహించిన అనేక కార్యక్రమాలలో తన గొంతును వినిపి ంచారు. జిల్లాలోనీ అనేక గ్రామాలలో మూఢనమ్మకాల బారిన పడుతున్న ప్రజలను తన గొంతుతో చైతన్య పరుస్తున్నారు. కులాంతర మతాంతర దండల పెళ్లిలను సమన్వయం చేశారు.జిల్లాలో ఎక్కడ మూఢనమ్మకాల సంఘటనలు జరిగినా వేగంగా స్పందిస్తూ ఆయా ప్రాంతాలకు వెళ్ళి బాధిత ప్రజలకు మద్దతుగా నిలుస్తున్నారు. కూకట్ పల్లిలో మ్యాజిక్ శిక్షణ పూర్తి చేసుకున్న అశోక్ చక్రవర్తి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కర్నూల్, కూకట్ పల్లి, ఉండవల్లి, మోకిల్లా, చేవెళ్ల లలో జరిగిన శిక్షణా తరగతుల్లో క్రియాశీలకు పాత్ర పోషిస్తూ నాయకత్వం వహించారు.గత సెప్టెంబర్లో ముంబైలో జరిగిన జాతీయ మహాసభలలో తన వంతు పాత్రను పోషిస్తూ చాలా ఉత్సాహంతో పనిచే శారు. సం ఘం నిర్మాణంలో, విస్తరణలో కార్యక్రమాల నిర్వహణలో క్రియాశీలకంగా పని చేసి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రెండు సం వత్సరాల పాటు తాను ఈ భా ద్యతలు నిర్వహి స్తారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు డా. బైరి నరేష్ సుజాత టీచర్ లు తనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా అశోక్ చక్రవర్తి మాట్లాడుతూ మన ప్రధాన లక్ష్యం మూఢనమ్మకాలను నిర్మూలించడం, ప్రజలను చైత న్యపరచడం, దానికోసం మరింత అంకితభావంతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తాను. అన్నారు తనపై నమ్మకంతో ఓటు వేసిన క్రియాశీలక నాయకులకు, అండగా ఉండి ప్రోత్సహిస్తున్న సంఘం వ్యవస్థాపకులకు అశోక్ చక్రవర్తి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణ పేట జిల్లాలో పలు ప్రజాసంఘాల వారు అశోక్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలిపారు.



## మున్సిపల్ చైర్మెన్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మెన్



**మోత్కూరు, మార్చి 06 (వార్త వేదిక సూర్య ):** ఇటీవల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన గడ్డం స్వప్న, సోమ నర్సయ్య లను శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ సమీర్ పోచం జగన్, బాలెంల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఊరేగింపును ప్రతి వీధిలో నిర్వహించాలి

▸▸ బీసీ ఎస్సీ నాయకులు డిమాండ్



**మోత్కూరు, మార్చి 06 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు ము న్సిపల్ కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఊరేగింపు ము న్సిపాలిటీలోని అన్ని వీధుల్లో ఊరేగింపు చేసి భక్తులందరికీ దర్శన భాగ్యం కల్పించి భక్తుల ఆకాంక్షను నెరవేర్చాలని బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీసీ , ఎస్సీ సంఘాలు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని స ంవత్సరాలుగా స్వామివారి ఊరేగింపు పట్టణ ప్రధాన రహదారులపై ప్రధాన మాత్రమే ఊరేగింపు చేయడం వల్ల వీధుల్లో ఉండే భక్తులు తీవ్ర మనోవేదనకు గురై స్వామి వారి దర్శనానికి నోచు కోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్యేకంగా పట్టణంలోని హరిజనవాడ, గాంధీనగర్ ,ఇందిరా నగర్ వీధుల్లో స్వామివారి ఊరేగింపు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన విరాళాలు ఖర్చులు ప్రజలకు దేవస్థాన కమిటీ తెలియ పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచం సోమయ్య ఎడ్ల నరేష్ కందుకూరి ప్రకాష్ గుమ్మడవెల్లి పరుశురాములు అన్నెపు సత్యనారాయణ అన్నెపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

▸▸ సిడిపిఓ యామిని

**మోత్కూరు, మార్చి 06 (వార్తా వేదిక సూర్య):** గర్భిణీ స్త్రీలు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఓ యామిని సూచించారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్వాడి 1కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాలు, బాలింతలకు పౌష్టికాహారం చిన్నారులకు అక్షరాభ్యాసం పై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా'లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందిస్తుందని,ఈ పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల తల్లి శిశువు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పు చేయించుకోవాలని, నార్మల్ డెలివరీలకే మొగ్గు చూపాలని కోరారు. పుట్టిన పిల్లలకు సమయానికి టీకాలు వేయించాలని తల్లులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.





అంగన్వాడీ కేంద్రాలలో మాత్రమే పోషక విలువలతో కూడిన బాలామృతం అందిస్తున్నారని, అదేవిధంగా తక్కువ బరువు ఉన్న పిల్లల కోసం ప్రత్యేక పోషకాహారం అందిస్తుందన్నారు. బాలింతలో ప్రతిరోజు ఆరోగ్య లక్ష్మి కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి,మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, ఏఎన్ఎం సైదమ్మ, అంగన్వాడి టీచర్లు సునీత, అలివేలు మంగ ఆశా వర్కర్లు, నవనీత తదితరులు పాల్గొన్నారు. గర్భిణీలకు వైస్ చైర్మెన్ చీరల పంపిణీ. 1వ,అంగన్వాడి కేంద్రానికి హాజరైన గర్భిణీ, బాలింతలందరికీ నాణ్యమైన చీరలు, బ్యాంగిల్స్ ,సుమారు 25 మందికి తన సొంత ఖర్చులతో మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా బహుకరించారు. తమ చీరలను బ్యాంగిల్స్ అందించిన వెంకన్నకు గర్భిణీలు, బాలింతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు కుటుంబపరంగా ఏమైనా ఇబ్బందులు వస్తే తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు

# జిహెచ్‌ఎంసి అధికారులకు టాక్సీ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

▸▸ మంఖల్ 67వ డివిజన్ జిహెచ్‌ఎంసి కార్యాలయంలో అస్తవ్యస్తంగా పరిపాలన
▸▸ జిహెచ్‌ఎంసి అధికారులు ముక్కుపిండి పన్ను వసూలు చేస్తున్నారు
▸▸ తుక్కుగూడ జిహెచ్‌ఎంసి కార్యాలయంలో ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే లేడా...
▸▸ కృష్ణ వాటర్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదో తెలియదు
▸▸ మంఖల్ 67వ డివిజన్ లో ప్రజా పరిపాలన గాలి కొదలిసిన జిహెచ్‌ఎంసి అధికారులు
▸▸ జిహెచ్‌ఎంసి కార్యాలయంలో ఏం అడిగినా మాకు ఏమీ తెలియదు అంటున్న అధికారులు
▸▸ ప్రజా సమస్యలు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున 67వ డివిజన్ నుంచి ఉద్యమిస్తాం
▸▸ రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మణికొండ నర్సింగ్ రాజ్



**మహేశ్వరం ,మార్చి 06( వార్తా వేదిక సూర్య):** జిహెచ్ఎంసి అధికారులకు టాక్సీ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మణికొండ నర్సింగ్ రాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుక్కుగూడ మున్సిపాలిటీగా ఉ న్నప్పుడు ఉన్న ఇంటి పన్ను జిహెచ్ఎంసిగా మారిన పన్ను మాత్రం పాత పద్ధతిలోనే వసూలు చేస్తున్నారు. మిగతా రూల్స్ అన్ని జిహెచ్ఎంసి రూల్స్ పాటిస్తున్నారు. గతంలో మున్సిపల్ గా ఉన్నప్పుడు ప్రజా పరిపాలన బాగుండేదని ప్రజా సమస్యలు ఉ న్నప్పుడు మున్సిపల్ అధికారులను అడిగి సమస్యలు పరిష్కారానికి కృషి చేసేదని కానీ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి గా మారినప్పటి నుండి ప్రజా సమస్యలు కాలికి వదిలేసి జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని తుక్కుగూడ ప్రజల వద్ద నుండి ఇంటి పన్నులు భారీగా వసూలు చేస్తున్నారని జిహెచ్ఎంసి మారిన తర్వాత ఇంటి పనులు తగ్గాల కదా అని అడిగితే జిహెచ్ఎంసి అధికారులు మాకు తెలియదు అంటూ సమాధానం ఇస్తున్నారు. ప్రజా సమస్యల కోసం మంఖల్ 67వ డివిజన్ జిహెచ్ఎంసి కార్యాలయ వద్దకు వెళితే అక్కడ ఎవరు ఉండడం లేదని ప్రజలు తమ సమస్యల కోసం ఎక్కడికి వెళ్లాలో అర్థం కావడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. ఇక తాగడానికి కృష్ణ వాటర్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదో తెలియకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు ఇంటి పన్ను వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ ప్రజా పరిపాలన ప్రజల సమస్యల మీద లేదని ఆయన అన్నారు.మంఖల్ 67వ డివిజన్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార కోసం ఫిర్యాదుల రిజిస్టర్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు. మంఖల్ 67వ డివిజన్ లో ప్రజా సమస్యల పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో పూర్తిగా పరిపాలన స్తంభించిందని అసలు ఎలాంటి సమస్యలు ఉన్నా పట్టించుకోవడంలేదని అధికారులు ఏది ఈయన మాకు తెలియదని సమాధానం ఇస్తున్నారని అసలు ఏం జరుగుతుంది అర్థం కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తుక్కుగూడ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి గా మారిన తర్వాత సమస్యలకు నిలయంగా మారిందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మణికొండ నర్సింగ్ రాజ్ హెచ్చరించారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya.yadadri@gmail.com